తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
19 ఫిబ్రవరి 2025
సంపుటి : 239
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సైబర్ సేఫ్టీలో తెలంగాణ నెంబర్ 1

- సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం
- ఎక్కడోండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,తరంగాలు
నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్‌ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. -మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం ఎంపికపై నేడు బీజేపీ భేటీ

- పర్వేశ్ వర్మవైపూ బీజేపీ నేతల మొగ్గు
- రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు


న్యూఢిల్లీ,
ఈ నెల 20 ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరనుందని సమాచారం. సిఎం అభ్యర్థి ఎంపిక సోమవారమే జరగాల్సి ఉన్నా..దానిని 19కి వాయిదా వేశారు. బుధవారం -మిగతా 2 లో



## పంటల రక్షణకు మరో పథకం

- తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త
- పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం పెట్టో యోచన
- డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్,తరంగాలు
తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ -మిగతా 2 లో



## ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలు నగరబాట..

హైదరాబాద్,తరంగాలు
హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో -మిగతా 2 లో

## రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

### కేసీఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కేటీఆర్ విమర్శలు

రంగారెడ్డి,తరంగాలు
పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, -మిగతా 2 లో



## భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం

- పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్
పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలుకు భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్‌ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి.. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్ళైనా విధివిధానాలు -మిగతా 2 లో



## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

- తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్
- కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య

ప్రయాగ్‌రాజ్,తరంగాలు
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. -మిగతా 2 లో

## కుంభమేళాకు భారీగా భక్తుల రాక

- 55 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటన



ప్రయాగరాజ్,తరంగాలు
ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలివస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ నెం 1

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్మును తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు.14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

(మొదటి తరువాయి)

సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల రక్షణకు మరో పథకం

(మొదటి తరువాయి)

ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

(మొదటి తరువాయి)

ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

# కుంభమేళాకు భారీగా భక్తుల రాక

(మొదటి తరువాయి)

పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుంభమేళాలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. సంబంధిత ఫొటోను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. మహా కుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత, ఆధ్యాత్మిక వేడుక అన్నారు. సనాతన సంప్రదాయం, వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా, సౌభాగ్యంగా ఉండాలని గంగామాతను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే గడ్కరీ దంపతులు కూడా పుణ్యస్నానాలు ఆచరించారు.

# ఢిల్లీ సీఎం ఎంపికపై నేడు బీజేపీ భేటీ

(మొదటి తరువాయి)

జరిగే భేటీలో సిఎం ఎంపిక జరగవచ్చు. 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది.
ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 20న గురువారం సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణస్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్రమంత్రులు, భాజపా అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరవుఉతన్నట్లు సమాచారం. వీరితోపాటు ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ ధీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తేల్చలేదు. మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్‌వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు. బుధవారం భాజపా శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు. దీంతో లాంఛనం పూర్తి కానుంది. ఆ తరవాత సిఎం గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.

# ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

(మొదటి తరువాయి)

సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.ం

# భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం



(మొదటి తరువాయి)

రూపొందించలేదన్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి 2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా








## -విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ చైతన్యకు ఇది గొప్ప విజయం

## -కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

**ఖమ్మం ప్రతినిధి,18ఫిబ్రవరి, తరంగాలు:** శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మరియు జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి అటానమస్ హోదా లభించిందని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ చైతన్యకు ఇది గొప్ప విజయమని అన్నారు. కళాశాల యాజమాన్యం మౌలిక సదుపాయాలు, నిష్ణాతులైన అధ్యాపకులను మరియు క్యాంపస్ ప్లేస్మెంట్ల పై దృష్టి సారించడం ద్వారా శ్రీ చైతన్యకు అటానమస్ హోదా లభించిందని తెలిపారు. విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యను అందించడంలో ఇది ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ అటానమస్ ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేసుకోవచ్చని దానికి అనుగుణంగా బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యా సాంకేతికతను అందించవచ్చు అని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ నేటి పోటీ మార్కెట్లో, నైపుణ్యం కలిగిన సాంకేతిక మరియు నిర్వహణ నిపుణులకు భారీ డిమాండ్ ఉంది అని జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ మరియు పాఠ్యప్రణాళిక విద్యార్థులకు తక్షణమే ఉపాధి కల్పించడానికి సంబంధించిన కోర్సులను ఈ అటానమస్ ద్వారా అందించవచ్చు అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ అటానమస్ సిలబస్ ద్వారా ఒక సెమిస్టర్కు రెండు కంటే ఎక్కువ ల్యాబ్లను చదివే విధంగా రూపొందించుకోవచ్చు అని దీని ద్వారా మరింత టెక్నికల్ నాలెడ్జ్ పొందడంలో వారికి సహాయపడుతుంది అని దీనితో పాటు, పాఠ్యాంశాల్లో ముఖ్యమైన భాగమైన హ్యాండ్-ఆన్ ప్రాజెక్ట్ విద్యార్థులను ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయడం'లో కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ ఈ అటానమస్ ద్వారావిద్యారంగ మరియు పరిశ్రమలకు సంబంధించిన నిపుణులతో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఏర్పాటుచేసి స్వయంగా అకాడమీ క్యాలెండర్ ను తయారుచేసుకొని దానికి అనుగుణంగా సిలబస్ ను





రూపొందించి ఇంటర్నల్ మరియు ఎక్స్టర్నల్ పరీక్షలను స్వయంగా కళాశాలనే నిర్వహించుకోవచ్చని తెలిపారు.కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఛాయిస్ బేస్ క్రెడిట్(సీబస్సీ ) సిస్టం ద్వారా కోర్ బ్రాంచీలు అయిన సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, చదువుతున్న విద్యార్థులు ఇతర బ్రాంచ్ లు అయినా కంప్యూటర్ సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్ లో ఉన్న సబ్జెక్టులను కూడా సెలెక్ట్ చేసుకుని చదువుకునే విధంగా అటానమస్ సిలబస్ ని రూపొందించుకోవచ్చు అని తెలిపారు. దీనివల్ల విద్యార్థి అటు కోర్ కంపెనీలతో పాటు సాఫ్ట్వేర్ కంపెనీలలో కూడా సులభంగా ఉద్యోగం సాధించవచ్చు అని తెలిపారు. ఈ అటానమస్ సాధించిన సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యక్రమంలో, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ, డీన్ డాక్టర్ సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ చిరంజీవి, శ్రీ కుమార్,మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలం అయ్యింది. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఇప్పుడు మసి పూసి మారేడు కాయలు చేస్తున్నారు. ఎస్సీ జనాభా 15 నుండి 17 శాతానికి, ఎస్టీ జనాభా 9 నుండి 10.5 శాతంగా, బీసీ 52 నుండి 46 శాతంగా ప్రకటించారు. బీసీ కులగణన పేరిట అభాసుపాలయ్యారు. ఇది సిగ్గుమాలిన తనం. ప్రజల వ్యతిరేకత తట్టుకోలేక లేదు లేదు మళ్లీ చేస్తాం అంటున్నారు. చట్టబద్ధత శాస్త్రీయత లేకుండా అమలు కాదు అనే విషయం తెలీదా ? ఏదో లబ్ధి పొందాలని చూస్తే పాతర వేశారు.కెసిఆర్ 317 జీఓ ఇచ్చి డీఎ ఇవ్వకుండా సిపిఎస్ పెన్షన్ విధానం అమలు చేసి ఇబ్బంది పెడితే.ఇవన్నీ అధికారంలోకి రాగానే సరి చేస్తా అని చెప్పిన రేవంత్ ఒక్కటీ అమలుచేయలేదు. కెసిఆర్ మీద వ్యతిరేకతకు 9 ఏళ్ల పడితే,రేవంత్ మీద వ్యతిరేకతకు 9 నెలలే పట్టింది.మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని లేపడానికి.అంకుశంతో పొడిచే శక్తి ఒక్క బీజేపీకే ఉంది.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కట్టుబానిసల లెక్క ఉంటారు,బీజేపీని గెలిపిస్తే మీకోసం కొట్లాడతారు. బీజేపీ మీకు సంపూర్ణంగా అండగా ఉంటుంది. కాంగ్రెస్ కి ఓటు వేసి మరోసారి ఆగం కాకండి. 140 కోట్ల ప్రజల పొత్తుల సద్ది మోదీ. మోదీ ఏ కులం అని చర్చ పెట్టడం రేవంత్ రెడ్డి కుసంస్కారం. ఇది తగదు.దేశంలో ఇప్పటివరకు అయిన ప్రధానులను చూసాం.. ఆకలి తెలిసిన బిడ్డ, చాయ్ అమ్మిన వాడు పీఎం అయితే భారత కీర్తి ప్రతీక పెరిగింది.బహిర్భూమికి ఇబ్బంది లేకుండా 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవం కాపాడారు.4 కోట్ల మంది సొంతఇంటి కల నెరవేర్చిన బిడ్డను పట్టుకొని ఇలాంటి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ వెర్రిబాగుల తనానికి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇది రేవంత్ కి నష్టం కాదు తెలంగాణ ప్రజలకి నష్టం.ఇలాంటి పిచ్చి పనులు చేయవద్దు.కేంద్రం నిధులు ఇస్తుంటే మీరు మీ పేర్లు ఎలా పెట్టుకుంటారు. పిచ్చి మాటలు పక్కన పెట్టి పేదలకు ఇల్లు కట్టించండి. మేక్ ఇన్ ఇండియా నినాదంతో బడ్జెట్ లో నిధులు కేటాయించబడ్డాయి. విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నారు .రామగుండం ఎరువుల కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీ మంజూరు చేశారు. రాష్ట్రాలు పరిశ్రమలు పెట్టుకోవడానికి లక్షాయాభై వేల కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా ఇవ్వడానికి కేంద్రం బడ్జెట్ లో పెట్టింది. రేవంత్ ఆ నిధులు తీసుకురా.కేంద్రం సహకరించడానికి సిద్ధంగా ఉంది.బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీకి కూడా సిద్ధం. సమ్మక్క సారక్క విశ్వవిద్యాలయం, రామగుండం విద్యుత్తు కేంద్రం విభజన చట్టం హామీలు కాదా ? దోచు కావడం దాచు కావడం తప్ప రాష్ట్ర ప్రజలమీద కాంగ్రెస్ వారికి ప్రేమ లేదు. బిజెపి పార్టీ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పులి నరోత్తం రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.బిఆరెస్ నుండి ఎంపీటీసీ సోమ్లా నాయక్ టీం,బిచ్య నాయక్, దేవందర్ నాయక్, కాంగ్రెస్ నుండి పల్స రవీందర్ గౌడ్ లకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు వల్లభూ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, సుధాకర్ గాందీ, నరసింహ రెడ్డి, యాప సీతయ్య, లింగాల సుధీర్ రెడ్డి, వద్దిరాజు రామచంద్ర రావు, శ్యామ్ సుందర్ శర్మ, ఆకుల శ్రీనివాస్, మోసంగి మురళి, పల్లె సందీప్, స్వరూప, చీకటి మహేష్ గౌడ్, చిల్వూరు వెంకన్న, భూక్య సంగీత, నెహ్రూ నాయక్, ఇందు భారతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో రైతుల ఇబ్బంది

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



**వర్ధన్నపేట,18 ఫిబ్రవరి, తరంగాలు :** అకాల విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అకాల విద్యుత్ కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతుల పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలు మరియు లోవేల్టేజ్ సమస్య వల్ల రైతుల మోటార్లు కాలిపోయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మరియు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులకు విద్యుత్ కోతలతో మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా లోవోల్టేజ్ సమస్య లేకుండా చూసి రైతులను నష్టపోకుండా చూడాలని లేదంటే రైతుల తరపున పోరాటం చేస్తామని రైతులకు న్యాయం జరిగే వరకూ రైతులతో కలిసి పని చేస్తామని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి అందవలసిన దేవాదుల ప్రాజెక్టు నీళ్లు ఇప్పటికీ అందడం లేదని వాటిని అందించే దిశగా ఎమ్మెల్యే పని చేయడం లేదని అన్నారు. కనీసం దేవాదుల నీళ్లు అన్ని గ్రామాలకు కెనాల్ ద్వారా అంది ఉంటే చెరువుల్లో నీళ్లు ఉండి భూగర్భ జలాలు పెరిగేవని ఆ విధంగా రైతుకు లాభం జరిగేదని కానీ స్థానిక ఎమ్మెల్యే దానిపై దృష్టి సారించకుండా రాజకీయాలకు మాత్రమే పరిమితం అయ్యారని మహేందర్ రెడ్డి విమర్శించారు.ఇప్పటికైనా పంట చివరి దశలో దేవాదుల నీళ్లు వచ్చే విధంగా కృషి చేసిన రైతులకు ఎంతో కొంత మేలు చేసిన వారు అవుతారని మహేందర్ రెడ్డి అన్నారు.

# పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు వితరణ






**జఫర్గడ్ ప్రతినిధి,ఫిబ్రవరి 18, (తరంగాలు):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నట్లు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధిపల్లె రాజిరెడ్డి తెలిపారు. మండలంలోని తమ్మడపల్లి -జి ఉన్నత పాఠశాలలో 10వ. తరగతి చదువుతున్నవిద్యార్థులకు మంగళవారం పరీక్షల మెటీరియల్ ను సంస్థ వారు అందించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుచూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమాజం గురించి ఆలోచించగలుగుతున్నారంటే ఇక్కడ వారికి ఉపాధ్యాయులు అందించే విద్యయే ముఖ్య కారణమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తల్లిదండ్రుల బాధ్యత ప్రధానమైనదని వివరించారు.సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారే రాణించగలుగుతారని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సాయిరాజ్ ఉపాధ్యాయులు ఆరోగ్యరెడ్డి,సంపత్ కుమార్ ,సురేష్ ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాయామాటలతో భూమిని ఏజీపీఏ చేయించుకున్న బావమరిది

## పత్రికల వారికి తెలిపిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన జెట్ట కొమురయ్య తండ్రి కీ: శే ఐలయ్య ఈ మధ్య కాలంలో భార్య ఒక్క గానొక్క కొడుకు అనారోగ్యంతో చనిపోయారు. ఇదే అదునుగా భావించిన అతడి బావమర్ది భూమండ్ల మల్లేష్ తండ్రి నర్సయ్య గ్రామం మరియు మండలం మోట కొండూరు వారు దురుద్దేశంతో ఆస్తి బావ తమ్ముని కుమారునికి దక్కుతుంది అని అతని బావ జెట్ట కొమురయ్యనీ రాత్రి సమయంలో ఎత్తు కెళ్లి తన ఊర్లో మోటకొండూరులో బంధించి మాయ మాటలు చెప్పి ఎవ్వరికి తెలియకుండా దొంగ తనంగా రాయిపల్లి గ్రామ శివారులో గల సర్వే నం 109 ఆ/128 ఊ గల రెండు ఎకరాల భూమిని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఏజీపీఏ (%ూ+ూూ%) చేయించుకున్నాడు అని నీడ్స్ స్వచ్ఛందం సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గ్రామ దేవతలకు సాక పోసి మొక్కులు చెల్లించుకున్న మహిళలు





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గ్రామ దేవతలు గడి మైసమ్మ, ఎల్లమ్మ, మారెమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు మంగళవారం రోజు సందర్భంగా పలువురు మహిళలు ఒక్కపొద్దు(ఉపవాసం) ఉండి సాక పోసి మొక్కులు చెల్లించుకుని అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ. గ్రామస్తులు మాధవి, సావిత్రి, సోని, ఐలమ్మ, వసంత, అలివేల, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### -మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం బిజెపి నాయకుల ప్రచారం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో మంగళవారం రోజు ఖమ్మం నల్గొండ వరంగల్ బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్వం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తుమల మురళీధర్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమారస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## ప్రైవేట్ హాస్పిటల్లో జన్మించిన పిల్లల సర్టిఫికెట్ కు డబ్బులు వసులు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని లక్ష్మి నర్సింగ్ ప్రవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతు మంగళవారం రోజున జిల్లా వైద్య అధికారి డిఎం హెచ్ ఓ జి మురళీధర్ కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మండ విక్రమ్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్,లు మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణం లో ప్రైవేట్ హాస్పటల్ లో బర్త్ సర్టీపికెట్ ఇవ్వాలి అంటే డబ్బులు ఇవ్వాల్సిందే అని అంటున్నారు.హాస్పటల్ లో డిలీవర్ అయి పుట్టిన పిల్లల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి అంటే దర్జాగా డబ్బులు వసలు చేస్తు తమ ఇష్ట వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. హాస్పటల్ లో కాలం చెందిన మందులు అమ్ముతూ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,హాస్పిటల్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించటమే హర్షవర్ధన్ రెడ్డి లక్ష్యం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి ఉపాధ్యాయులకు చేసిన పనులకు బ్రాహ్మరథ పడుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యాయులు.నిరంతరం ఉపాధ్యాయుల కొరకు పనిచేస్తు గత ప్రభుత్వంలో ఎదురుకున్న సమస్యలను ప్రమోషన్,బదిలీలు, పండిట్ మరియు పీఈటీ అప్గ్రేడషన్ లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలు, ఎంఇఓ పోస్టులు ఇప్పివ్వడం, స్కావెంజర్ పోస్టులు మోడల్ స్కూల్ బదిలీలు, గురుకులాల సమస్యలను, ఎయిడెడ్, పాలిటెక్నిక్ కాలేజీలలో ఎదుర్కొన్న సమస్యలను తీర్చి, బ్యాంక్ సిబిల్ స్కోర్ పోయి లోన్ రాని సదర్భం నుండి, ప్రతి నెల 13 తారీకు జీతం నుండి ఒకటో తారీకు జీతం వచ్చిన సదర్భం నుండి హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయుల గుండెల్లో నిలిచారు, ప్రతి నిత్యం ఉపాధ్యాయ సమస్యలను వింటు,సిపిఎస్ రద్దు,317, స్పోజ్, సర్వీస్ రూల్స్ కొరకు ప్రతి నిత్యం కొట్లాడటం, ప్రతి ఉపాధ్యాయుడి గుండెల్లో తను చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రతి రోజు సెక్రెట్రియేట్,డిఎస్ఈకి వచ్చే వారి బాధలు, కష్టాలు విని సంఘాలకు అతీతంగా పనిచేయడం నేటివరకు కూడా యాదాద్రి భువనగిరి జిల్లా సంఘము ఏది ఐనప్పటికి హర్షవర్ధన్ రెడ్డికి స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు మద్దతు తెలుపుతున్నారు.ఇపుడు నిలబడ్డ కొన్ని సంఘాల పెద్దలు గత ప్రభుత్వంలో వారి వెనుక చేరి స్వ%శీ%త పనులు స్వలాభాలు చేసుకునేవారు మరి హర్షవర్ధన్ రెడ్డి ఏ ప్రభుత్వం ఉన్న ఉపాధ్యాయుల పక్షాన నిలబడి, కొట్లాడి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరింప చేసిన విధానానికి హర్షవర్ధన్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యాయులు సంఘాలకు అతితంగా వారికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారు, వారికీ, వారి టీమ్ కు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిది 7వ సీరియల్ నెంబర్ మీద 1(ఒకటవ)నెంబర్ ప్రాధన్యత ఇస్తామని మద్దతుగా నిలుస్తున్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత నల్ల చంద్రస్వామి మాదిగ





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకి ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా నేతలు హైదరాబాద్ లో కలసి దుశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ వరించిందని నలభై ఏళ్ల ప్రజా జీవితం - ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత.ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త. వికలాంగుల పెన్షన్ల ప్రదాత. వృద్దులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాలకు భరోసై,తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం మెతుకై, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ఇది మాదిగలకు , అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ,ఇటుకల దేవేందర్ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, మైలారం రామకృష్ణ మాదిగ, సోలిపేట రామకృష్ణ మాదిగ, జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, వద్దిగళ్ల రాజు మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు

### -మహిళ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** మహిళ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మంగళవారం పత్రికల వారితో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించాలీ అని సీఎం రాష్ట్రంలో బీసీ కులగణన చేశారు.బలహీన వర్గాలు చాలా సంతోషం పడుతున్నాయని బీసీ కులగణన తరవాత రాష్ట్రంలోని ఇతర పార్టీ లకి కాలం చెల్లిందని,బీఆర్ఎస్ లో ఏం ప్రాబ్లెమ్ఉన్నా కల్వకుంట్ల కుటుంబమే మాట్లాడాలి. కొత్తగా కవిత బీసీ నినాదం ఎత్తుకుంది. బీసీల గురించి మాట్లాడడానికి బీఆర్ఎస్ లో ఒక్క బీసీ నాయకుడు లేడు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళిత సీఎం అని కెసిఆర్ దళితులని మోసం చేశారు.బీసీ బంధు అని బీసీలని మోసం చేశారు. ఏ వర్గానికి బీఆర్ఎస్ హయాంలో న్యాయం జరగలేదు.కవిత గురించి మాట్లాడాటానికి మాకే సిగ్గుగా ఉంది.కుటుంబంలో ఉన్న కొట్లాటలకి ఏదో నినాదంతో ప్రజల మధ్య ఉండడానికి బయటికి వస్తుంది కవిత.బిఆర్ఎస్ కి ఒక బీసీ నాయకుడిని అధ్యక్షుడిని చెయ్యగలరా కవిత చెప్పాలి. బండి సంజయ్ వ్యవహారం పిచ్చి వాడి చేతిలో రాయి లాగా ఉంది. కార్పొరేటర్ కి ఎక్కువ ఎంఎమ్మెల్యేకి తక్కువ బండి సంజయ్.రాష్ట్రంకి రావలసిన నిధులు అభివృద్ధి గురించి మాట్లాడండి బండి సంజయ్.రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కి లేదు. అధికారంలో ఉన్నపుడు ఐఏఎస్ లతో కాళ్ళు బూట్లు పట్టించుకున్న కేటీఆర్ కి ఐఏఎస్ లగురించి మాట్లాడే అర్హత లేదు.ఏ మొఖం పెట్టుకొని రైతు దీక్ష చేస్తున్నారు. బీఆర్ ఎస్ మనుగడ కోసం కేటీఆర్ బుడబుక్కల వేషాలు వేస్తున్నాడు.రైతులు కూడా కేటీఆర్ ని దగ్గరకి రానివ్వరని మహిళ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు.

# ఫుట్ పాత్ వ్యాపారులను బెదిరించడం మానుకోవాలి

-సిపిఎం నాయకుల డిమాండ్

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేరు చెప్పి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫుట్ పాత్ వ్యాపారులను బెదిరించడం మానుకోవాలి. మంగళవారం రోజున ఆలేరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫుట్ పాత్ వ్యాపారులతో కలిసి వ్యవసాయ మార్కెట్లో జీడికల్ రోడ్డు వైపుకు నిర్మాణం చేపట్టిన వ్యాపార సముదాయాలను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇగ్బాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ఫుట్పాత్ లో వెల్డింగ్ షాపులు వద్ద కమ్మరి ఇతర వ్యాపార సముదాయాల పేదలతో కలిసి మాట్లాడగా గత కొంతకాలంగా మార్కెట్ కార్యాలయం లోపల వ్యాపార నిమిత్తం షట్టర్లు నిర్మించుకున్న కొంతమంది యజమానులు మార్కెట్ ప్రహరీ గోడ అవుతల ఉన్న వ్యాపార సముదాయాలు తొలగించాలని ఒత్తిడి చేస్తున్నట్టుగా అక్కడ వారు తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడలు మేము తొలగిస్తామని ఆ ప్రహరీ గోడ ఎదురుగా ఉన్న మీ షాపులను తొలగించాలని మాకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండ ఉందని మీరు మమ్మల్ని ఏమి చేసుకోలేరని ఫుట్ పాత్ పై బతుకుతున్న వారిని



బెదిరిస్తున్నట్లుగా అనేకమంది ఫుట్ పాత్ వ్యాపారులు వాపోయారని ఆయన చెప్పారు. వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన వ్యాపార సముదాయాలు నిబంధనల ప్రకారం మార్కెట్కు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు అవసరాలకు అనుగుణమైనటువంటి వ్యాపారం చేపట్టాలని రైతులకు అవసరమైన వస్తువులను మార్కెట్ లోపలనే అమ్మాలని బార్ దాన గన్ని బ్యాగులు ఇతర వ్యవసాయ వస్తువుల వ్యాపారం చేయవలసి ఉండగా నిబంధనలు అతిక్రమించి ఈ షెటర్లకు జీడికల్ రోడ్డు వైపులా ఉన్న మార్కెట్ ప్రహరీ గోడను తొలగించి కమర్షియల్ వ్యాపారం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని దీన్ని కొంతమంది అధికారులు వత్తాసు పలుకుతున్నారని దీన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పై విషయాన్ని ఈ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మార్కెట్ సెక్రటరీతో విచారించగా వారికి మార్కెట్ గోడను తొలగించడం కొరకు ఎలాంటి అనుమతులు లేవని ఇట్టి విషయాన్ని



మా ఉన్నత అధికారులకు నివేదిస్తామని తెలియజేశారు. అనంతరం మార్కెట్ వద్ద ఫుట్పాత్ వ్యాపారులతో కలిసి మార్కెట్లో షట్టర్లు నిర్మించుకున్న యజమానుల తీరుకు నిరసనగా మార్కెట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే కల్పించుకొని కొంతమంది వ్యక్తుల లబ్ధికోసం దాదాపు 40 కుటుంబాలను రోడ్డును పడకుండా ఆలోచన చేసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పేద ప్రజలకు న్యాయం చేయవలసిందిగా ఆయన డిమాండ్. లేనియెడల పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమించవలసి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం, ఎండి మతిన్, మాదాని నవీన్, బర్ల సిద్దులు, ఎండి అఖిల్, ఖలీల్, ఆలకుంట్ల యాదగిరి, కొత్తోజు భీష్మాచారి, కుత్తోజు లవ కుమార్, ఆలేటి నరసింహ చారి, ఎండి అఫ్జల్, పబ్బోజు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించింది శూన్యం

-వామపక్షాల నాయకులు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే నినాదంతో గురజాడ స్ఫూర్తితో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పేదలు యువత రైతులు మహిళలకు కార్మికులకు ప్రాధాన్యతిస్తున్నామని మాటలు చెప్పి కేటాయింపుల్లో మాత్రం భారీ కోతలు విధించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బేజాడి కుమార్ అన్నారు. మంగళవారం కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదవ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాకుండా పెద్దల బడ్జెట్ గా బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 47 వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని అదే విధంగా భీమా



రంగంలో 100% ఎఫ్డిఐలను అనుమతిస్తూ దేశీయ బీమా సంస్థలను ప్రమాదంలో పడేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 0% పేదరికం లక్ష్యం అంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం ఎక్కడ కూడా వెల్లడించలేదని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు ఒకరకంగా మిగతా రాష్ట్రాలకు ఒకరకంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందని కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని వారు అన్నారు. ప్రధానంగా మూసి ప్రక్షాళన కోసం, యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కోసం బడ్జెట్లో కేటాయింపులు లేవని వారు అన్నారు. జిల్లాలో వైద్య సదుపాయం అందించే ఎయిమ్స్ మాటే లేదని, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఊసులేకుండా ఉందని, దళితులు గిరిజనులకు బడ్జెట్ వాటాలో పెంచవలసింది పోయి తగ్గించడం ఏమిటని వారు ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ పేదలకు చేసింది ఏమీ లేదని ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించింది శూన్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బోలగాని జయరాములు గౌడ్, దయ్యాల

# బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం

-చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు కేటాయించాలి.

-లక్షకోట్లతో బీసీ బ్యాంకు ఏర్పాటు చెయ్యాలి, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చెయ్యాలి.

-సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్,ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని హామీ..శంతన్ రామరాజు,

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)** బీసీలకు చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలని శంతన్ రామరాజు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంనాడు మానుకోటను విచ్చేసిన మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈవిషయంపై ప్రధాని దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని



వాపోయారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక వెన్నెముకగా బీసీలు ఉన్నారన్నారు. ప్రతియేటా బీసీలకు బడ్జెట్లో నామమాత్రపు నిధులు కేటాయిస్తూ వాటిని పేపర్ల వరకే పరిమితం చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలతో పాటు లక్షకోట్లతో బీసీ బ్యాంకును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. వందకోట్లున్న బీసీలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటని తక్షణమే ఆలోటును పూరించాలని సూచించారు. బీసీలను ఓటుబ్యాంకుగా చూస్తే సహించే రోజులు కావన్నారు. బీసీ యువత, మేధావులు చైతన్యవంతులై తమకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి చాటుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. బీసీలంతా కలిసి తమ హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, అల్వాల లాలయ్య, వీరమల్ల ప్రేమ్ కుమార్, చుక్కల నరేష్, మల్లం యశ్వంత్, ఎలగలబోయిన శ్రావణ్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలగందుల శ్రీనివాస్ ని పరామర్శించిన బిజెపి నాయకులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఎలగందుల శ్రీనివాస్ తల్లి అకాల మరణం చెందడం జరిగింది. శ్రీనివాస్ ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర




నాయకులు తుమల మురళిధర్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజున శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి దర్శనం అనంతరం బీర్ల



అయిలయ్యకు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదం అందించారు. అనంతరం వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తన కూతురు అరుంధతికి కేక్ తినింపించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్ లో కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** తెలంగాణ ఉద్యమ విజేత, తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా ఎర్రవల్లిలోని ఫాంహౌస్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు.



## ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మంగళవారం రోజున యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచినటువంటి చైర్మన్




మరియు డైరెక్టర్లను ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించాలి..

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న.




**కేసముద్రం,ఫిబ్రవరి 18, (తరంగాలు)**
మంగళవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ దామోదర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలొని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ కూలీలకు, నిరుద్యోగులకు ఆమోదయోగ్యంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా వెంటనే సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,జల్లే జయరాజు,వేల్పుగొండ సావిత్ర,సోమారపు ఎల్లయ్య,లక్ష్మయ్య ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఈజీఎస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో ఎల్ భాస్కర్



**గణపురం ,ఫిబ్రవరి 18(తరంగాలు):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి ఆలయం ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు పిచ్చి చెట్ల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఈజీఎస్ కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించారు. శివరాత్రి పర్వదినానికి తక్కువ సమయం ఉండడం వల్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## రైతు బాంధవుడు మా ఎమ్మెల్యే - రావూరు గ్రామ రైతులు





**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (తరంగాలు):**
మండలంలోని ఆకేరు పరివాహాక ప్రాంతంలో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని అందోళన చెందిన పర్వతగిరి మండలంలోని రావూరు,దుబ్బ తండ,పెద్ద తండా అన్నారం రైతులు వారి సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే సొంత నిధులు, ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని పంట కాలువలకు కెనాల్ నీరు వచ్చేలా చేశారు. స్థానిక రైతుల కోరిక మేరకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కాలువలోని చెత్త,పిచ్చి మొక్కలను, పూడికపోయిన మట్టిని కాలువ నుంచి తొలగించి నీరు పంట పొలాలకు పారేలా చేశారు. ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలోని వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, వెంకటేశ్వరపల్లి, రాయపర్తి మండలం కొత్తూరు గ్రామం మీదుగా మండలంలోని రావూరు వరకు నీరు అందడంతో, పంట పొలాలు ఎండిపోకుండా దేవుడిలా ఆదుకున్నారని... రైతు బాంధవుడు మా ఎమ్మేల్యే అంటు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దగ్గరుండి పనులు చేయించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి





-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)**
రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో




వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.హాజరయ్యారు,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల నిర్వహణ కొరకు నిధులు విడుదల చేయాలి

**కేసముద్రం,ఫిబ్రవరి 18, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రంలోని గ్రామా పంచాయతీలలో గత సంవత్సరం (ఫిబ్రవరి 2,2024) పాలకవర్గం కాలపరిమితి ముగిసిన నాటి నుండి గ్రామపంచాయతీలో రోజువారి కార్యకలాపాలు అయిన పారిశుద్ధ్య నిర్వహణకు కావలసిన ట్రాక్టర్ డీజిల్,బ్లీచింగ్,బయోమెట్రిక్,దోమల నివారణ మరియు ఇతర పారిశుద్ధ్య సామాగ్రి,అదేవిధంగా వీధిదీపాల నిర్వహణ తాగునీటి నిర్వహణ కొరకు గ్రామపంచాయతీలలో నిధులు లేవని తద్వారా గ్రామ పంచాయతీల నిర్వహణ కష్టంగా ఉందని కేసముద్రంలోని గ్రామపంచాయతీ ఎంపీడీవో క్రాంతి కి వినతి పత్రం అందజేశారు. ఫార్మ ద్వారా షాపుల నుండి మరియు వెండర్ల నుండి తమ గ్రామపంచాయతీలో వాటికి సంబంధించిన బిల్లులను చెక్కు రూపంలో వారికి చెల్లించడం జరిగినదని అన్నారు. చెక్కులు విడుదల కాకపోవడంతో గ్రామపంచాయతీలో నిర్వహణ సాధ్యం కావడంలేదని అన్నారు.కావున గత ఆగస్టు నెల నుండి ఐఎఫ్ఎమ్ఎస్లో పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే పేమెంట్ చేయాలని మరియు నిధులు అందుబాటులో లేని గ్రామపంచాయతీలో ఖర్చులు చేసిన డబ్బులు



చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. అందువల్ల గ్రామపంచాయతీల నిర్వహణకు అవసరం ఉన్న నిధులను నేరుగా టీఎస్ బి పాస్ ద్వారా విడుదల చేయవలసిందని అదేవిధంగా గ్రామపంచాయతీ సాధారణ నిధులకు ట్రెజరీ అనుసంధానం లేకుండా నేరుగా చెల్లింపులు జరుపుటకు అవకాశం కల్పించవలసిందిగా కోరారు.ఫర్మవారు క్రెడిట్ ఇవ్వలేక పోతే మార్చి 1వ తేదీ నుండి గ్రామపంచాయతీలో నిర్వహణ చేయలేమని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొట్టురీ రాంబాబు సంఘం నాయకులు ఇసంపల్లి నాగార్జున,కోలా దుర్గయ్య, రఘువీర్, శైలజ, అరుణ్ జ్యోతి, రమ్య, విజిత,మంజుల,నివాస్ రెడ్డి,వినయ్,శ్రీనివాస్, రాజేష్, వినోద్, వాణి,స్వరూప మరియు మండల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**గణపురం, ఫిబ్రవరి 18(తరంగాలు):**
గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామ దేవతల ఆశీర్వాదంతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్థులు ఉన్నారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రైవేట్ హాస్పటల్ ఆకస్మిక తనిఖీ.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)**

మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మీ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింగ్ హోమ్ లో వైద్యుడు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి,వారు అంధించే సేవలకు సంబంధించి తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా తెలుగులో రుసుముల వివరాలు తెలియపరచాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందిచిన ధ్రువీకరణ పత్రాలను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, నర్సింగ్ హోమ్ లో పనిచేసే సిబ్బంది హాజరు పట్టికలో హోదాను రాయాలని మరియు వారి యొక్క క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్ ను ఆసుపత్రి సిబ్బంది వివరాలను మారినట్లయితే, జిల్లా కార్యాలయానికి క్వాలిఫైడ్ జిరాక్స్ కాపీలను పంపించాలని, ఆసుపత్రి రికార్డు ల నిర్వహణ తనిఖీ చేయడం జరిగింది. జనన ధ్రువీకరణ పత్రాలు పుట్టిన వెంటనే ఇవ్వాలని, హాస్పిటలకు వచ్చే రోగులకు మర్యాదగా మాట్లాడాలని,స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో ,స్కానింగ్ చేసే గదిలో మరియు ఫామ్ -ఎఫ్ ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.ఈ తనికీలో ప్రోగ్రాం అధికారులు




డాక్టర్ విజయ్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకులు కె,వి. రాజు సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికతనికి చేసిన అదనపు కలెక్టర్









**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 18 తరంగాలు**

మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, వారితో డి ఈ ఓ , ఎంపీడీఓ , ఏఈ ఉన్నారు. అనంతరంవారు మాట్లాడుతూ చిన్న పెద్ద మరమ్మతు పనులకు సంబంధించి ప్రిన్సిపాల్‌తో సంభాషించారు. మరుగుదొడ్ల బ్లాక్ , ఆర్ ఓ సిస్టమ్ మరమ్మతులు మంజూరు చేయాలని ఏఈని ఆదేశించారు.బృందం కోడింగ్ క్లాస్‌రూమ్‌ను సందర్శించి, విద్యార్థులతో సంభాషించి, వారి ప్రతిభను,ఉత్సాహాన్ని వెలికి తీయాలి అలాగే భోజనశాలను పరిశీలించి, ఆహారాన్ని రుచి చూశారు. పరిశుభ్రత ప్రమాణాలపై బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.స్టోర్ రూమ్‌ని తనిఖీ దాని సరైన నిర్వహణ సంస్థను డార్మిటరీ,టాయిలెట్ బ్లాక్ ఇన్స్పెక్షన్ చేసి వసతి గృహం, మరుగుదొడ్ల బ్లాక్‌లను పరిశీలించి, పరిశుభ్రతలు పాటించాలి అని అన్నారు .వెంటిలేషన్‌ను మెరుగుపరచడానికి ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లను ఇన్‌స్టాల్ చేయాలని సలహా ఇచ్చారు . మరుగుదొడ్ల బ్లాక్ ఆర్ ఓ మరమ్మతుల కోసం మంజూరు ప్రక్రియను ప్రారంభించేందుకు ఏ ఈ .మెరుగైన గాలి ప్రసరణ కోసం టాయిలెట్ బ్లాక్‌లో ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ల సంస్థాపనను నిర్ధారించుకోండి.అన్ని ప్రాంతాలలో పరిశుభ్రత సంస్థను నిర్వహించడం కొనసాగించండి. సందర్శన సమగ్రమైనది సంస్థ నిర్వహణ విద్యార్థుల పురోగతిపై అధికారులు మొత్తం సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరలక్ష్మి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**-నెక్కొండ ,ఫిబ్రవరి 18 ( తరంగాలు ):**



నెక్కొండ మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించబడిన ఎస్ఎస్సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం మంగళవారం నెక్కొండ మండలంలో కొనసాగింది. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ థెరీసా పాఠశాలల్లో మండల నోడల్ అధికారి బి రవి కుమార్ ఆధ్వర్యంలో వెరిఫికేషన్ టీం సభ్యులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రేణుకలతో కూడిన పరిశీలక బృందం విద్యార్థుల రికార్డులు,రిజిస్టర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్ లో విద్యార్థులు సాధించిన మార్కులు పరిశీలించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం రంగారావు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, సెయింట్ థెరీసా స్కూల్ కరస్పాండెంట్ యాకుబ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ ,ఇక్బాల్ , శ్రీదేవి, గీత తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటిసి దంపతులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 18,(తరంగాలు ):**

మండలకేంద్రంలో మాజీ ఎంపీటీసీ ఇల్లందల స్రవంతి మొగిలి తల్లి ముత్తమ్మ మరణించగా విషయం తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి,మృతురాలి కుటుంబాన్నిపరామర్శించి, పార్థివ దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ దంపతులు. ఈకార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పెండ్లి స్వామి , కుల్ల రాజు, దస్తగిరి , తాటికాయల నరసింగం, యూత్ నాయకులు గజ్జి రాజు, కత్తుల కోటి, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 18,(తరంగాలు):**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ - ఇల్లందుల స్రవంతి -మొగిలి తల్లి ఇల్లందుల ముత్తమ్మ మరణించినందున ముత్తమ్మ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి


**గణపురం, ఫిబ్రవరి 18(తరంగాలు):**



ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ - నల్గొండ - ఖమ్మం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ని గెలిపించాలని మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ స్కూల్ పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 9240015247 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల సీనియర్ నాయకులు మాదాసు, మొగిలి గౌడ్ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ వడ్డే రాజశేఖర్, బీజేవైఎం నాయకులు డాకూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహా ఆవిష్కరణ కొరకై కట్టిన దిమ్మెను కూల్చివేతకు నిరసన వ్యక్తం చేస్తున్న వారికి మద్దతు

**తెలిపిన బిజెపి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జీ పడాల శ్రీనివాస్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గ్రామస్తుల అందరి సమక్షంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ కొరకై కట్టుకున్న దిమ్మెను గ్రామస్తులకు తెలియకుండా రాత్రికి రాత్రి అధికారుల అండదండలతో కూల్చివేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి పడాల శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని హిందూ సంఘాలకు మద్దతుగా నిలిచి భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## పల్లెపాడులో కేసీఆర్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ యూత్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామములో తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ యూత్ సభ్యులు కేక్ కట్ చేసి సభ్యులు అందరికీ పంచడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు,స్టేషనరీ పంపిణీ అందజేసిన చల్ల రాఘోత్తం రెడ్డి







**నెక్కొండ ఫిబ్రవరి 18( తరంగాలు):** నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీని మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఏఈ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కు చెందిన చల్లా రఘోత్తం రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు,అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిని చిన్నతనం నుండే పిల్లలు చదువు పట్ల మక్కువ పెంచుకొని ఇష్టపడి చదువుకొని మీరు ఉన్నతంగా ఎదగాలని సూచించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామానికి చెందిన నేతుల సారంగం, వనం ఏకాంతం తాళ్లపల్లి భాస్కర్, అదేవిధంగా మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్, ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, రేణుక సునీల్ కుమార్, అదేవిధంగా ప్రాథమిక పాటశాల ప్రధానోపాద్యాయులు జాన్ నాయక్ జెడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మీర్ ఇక్బాల్ ఖాన్, శ్రీదేవి, రమేష్ ,లక్ష్మణ్, వినయ్ కుమార్, సురేందర్ రెడ్డి, పూర్ణిమ, వెంకటేశ్వర్లు, నరసయ్య, కతిజుల్ కుబ్రా, ఐలయ్య , రంజిత్ కుమార్, ప్రశాంత్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర స్థాయిలో ప్రతిష్టాత్మక ఖాన్ బహదూర్ అజీజుల్ హక్ ట్రోఫీ

-కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదిగా అందుకున్న ఎస్.ఐ శివ కుమార్.

-అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 ఫిబ్రవరి (తరంగాలు)** ఢిల్లీ సెంట్రల్ ఫింగర్ ప్రింట్ బ్యూరో రాష్ట్రాలలోని ఫింగర్ ప్రింట్ బ్యూరోలో నియామకులైన పోలీస్ వారికి నిర్వహించే ఆల్ ఇండియా బోర్డు పరీక్షలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఈద శివకుమార్ ఎస్ ఐ ప్రథమ స్థానంలో నిలిచారు. ఇందుకు గాను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలోని సీఫ్పిబి జనవరి 30- 31వ తేదీల్లో నిర్వహించిన 25వ అఖిల భారత ఫింగర్ ప్రింట్ బ్యూరో నిర్దేశకుల సమావేశం సందర్భంగా ప్రతిష్టాత్మక ఖాన్ బహదూర్ అజిజుల్ హక్ ట్రోఫీనీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్న శ్రీ నిత్యానంద రాయ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.తెలంగాణ
ఆల్ ఇండియా బోర్డు పరీక్షలో మొదటి స్థానంలో నిలిచినందుకు నేర పరిశోధన విభాగ డీజీపీ శిఖా గోయల్ , రాష్ట్ర ఫింగర్ ప్రింట్ బ్యూరో డైరెక్టర్ ఎండి తాతా రావు మరియు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ను అభినందించారు.

# ఆడిట్ తోనే వివో లోపాలను గుర్తించవచ్చు

-వివో తప్పిదాలకు వివో ఏలు,ప్రతినిధులే బాధ్యులు.

-అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

-ప్రతి రూపాయికి సరియైన ఆధారాలు చూపాలి

-వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు సిబిఓ వెంకట్



**వర్ధన్నపేట/సంగెం, 18ఫిబ్రవరి, తరంగాలు :** గ్రామైక్య సంఘాలలో నెలసరి జరిగే లావాదేవీలలో పొరపాట్లు జరిగితే వివో సహాయకులు(వివో ఏలు), వివో ప్రతినిధులే బాధ్యత వహించాలని డిఆర్డిఎ ఏపీఎం వీర్ల వేణు,సిబిఓ ఆడిటర్ వెంకట్ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో ఉప్పరపల్లి నల్లబెల్లి,కట్ర్యాల సంగెం మండలంలోని వెంకటాపూర్ నల్లబెల్లి గ్రామాల గ్రామైక్య రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు జరిగిన లావాదేవీలను డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామైక్య సంఘాలను రికార్డులను తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్య సంఘాల వసూలు చెల్లింపులకు సరియైన ఆధారాలు చూపాలని అన్నారు.అలాకాకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తే సంబంధిత వివోఏలు వివో ప్రతినిధుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. గుర్తించిన లోపాలను పై అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.ఈ తనిఖీల్లో వారి వెంట సీసీలు గోలి కొమురయ్య, స్వామి స్త్రీ నిధి మేనేజర్ కపిల్ వర్ధన్నపేట,సంగెం మండలాల వివోఏ లు, ప్రతినిధులు కట్ట రజిత భవాని వివో ఏలు బిర్రు దయాకర్, మంజుల బిక్షపతి రాము రాజా రాణి ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి సి ఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిపరామర్శ,ఆర్థిక సహాయం







**రాయపర్తి,18ఫిబ్రవరి, తరంగాలు:** పలు బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు.రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీజేపీ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి కర్ర ఆసి రెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మండలంలోని కోలన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల యాకంత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.అదేవిధంగా మునిగాల రవి అనారోగ్యంతో చికిత్స తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు తోట నర్సింగం, వంగళ యాదగిరి, సత్యం, మాచర్ల సోనారి, తోట నందు, తోట కృష్ణ మూర్తి, సత్తూరి వెంకన్న, యాకయ్య, విజయ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి,కోలా సంపత్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద భీమాతో భరోసా

-కలెక్టర్ కోయ శ్రీహర్ష

-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత.

-టీఎస్జేయూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక....



**పెద్దపల్లి ప్రతినిధి,18 ఫిబ్రవరి, తరంగాలు :** జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన టీ ఎస్ జే యూ జిల్లా కమిటీని కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు అభినందించారు.

### ఎన్నికైన టీ ఎస్ జె యూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ..

### -అధ్యక్ష కార్యదర్శులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కారెంగుల సురేష్

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ ఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ లు ప్రకటించారు. అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్,కె రాజేందర్,సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సి,ఫిబ్రవరి 18,తరంగాలు:** వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు,మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు.నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు.


వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయేందుకు ఆస్కారం ఉందని,అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో



శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ,విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను,మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.

# రైతులు ఓట్లు వేయడానికి తప్ప వాళ్ల సమస్యల పరిష్కారానికి అర్హులు కాదా








**-రైతులకు నిరీక్షణ తప్పదా**

**-హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ పై ఆశలు వదిలివేయాల్సిందేనా**

**-రైతులపై ఎందుకింత వివక్ష**

**-ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరెడ్డి రైతులుకు న్యాయం చేసేనా**

**నల్లబెల్లి/ ఫిబ్రవరి 18 తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో రైతులు అధికంగా మిర్చి పంట సాగు చేసేవారు గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి నల్లి తామర పురుగులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సంస్థ, ఉధ్యానవన పంటలు పండించే రైతులకోసం పరిశోదనా కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని తెలిసిన రైతులు మా పంటలకు ఆశించ చీడ పీడ పురుగుల నుండి ఒక శాశ్వతమైన పరిష్కారం దొరుకుతుందని సంతోషపడ్డారు కానీ వారి సంతోషం మున్నాళ ముచ్చటగా మారింది. వరంగల్ జిల్లాలో హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆనాటి ప్రభుత్వం ప్రత్యేకంగా హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ (మిర్చి పరిశోదన కేంద్రం మరియు సీడ్స్ అండ్ స్పైసెస్) ని నల్లబెల్లి మండలంలోని కన్నారావు పేట గ్రామంలో ఏర్పాటుకు జీ.వో – 31 ద్వారా హార్టి కల్చర్ మంజూరి కావటం జరిగింది.దీనికి గాను కన్నారావుపేట గ్రామ శివారు లో సర్వే నంబర్ 58 లోని 54ఎకరాల భూమిని సేకరించి అప్పటి ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వారికి అందజేయడం జరిగింది.హార్టికల్చర్ సెంటర్ ను గత ప్రభుత్వంలోని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ శాస్త్రవేత్త కే భాస్కర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.కానీ పనులు ప్రారంభించలేదు.ఎన్నికల ముందు హడావిడిగా ఎందుకు ప్రారంభించారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం గడుస్తున్నా సదరు రిసెర్చ్ స్టేషన్ కు సంబందించిన విషయంలో ఎలాంటి పురోగతి గాని,సమీక్షలు గానీ జరిపింది లేదు ఎందుకు ..పనులు ముందుకు సాగకపోవటం భాధాకరం .దాదాపు సంవత్సరం వృదా అయ్యింది.వీలైనంత త్వరగా తదుపరి చర్యలు చేపట్టి,వరంగల్ జిల్లా రైతాంగానికి మిర్చి పరిశోదన కేంద్రంతో పాటు,సీడ్స్, స్పైసెస్ కు సంబందించిన అన్ని రకాల పరిశోదనల ఏకైక కేంద్రం రాష్ట్రంలో నర్సంపేట నియోజిక వర్గ లో వుంటే రైతులకు మేలు జరుగుతుంది అనుకున్నారు. ప్రభుత్వం..రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడే హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ సంబందించి తదుపరి చర్యలు చేపట్టి వేగంగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. రాజకీయ కక్షలకు పోకుండా ఆర్టికల్చర్ సెంటర్ పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మండలం లో పడితే విద్యార్థులకు కూడా మంచి అవకాశాలు ఉంటాయి కనుక ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని రైతులకు అండగా నిలవాలని రైతులు మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారుగత ప్రభుత్వం లో హార్టీ కల్చర్ సెంటర్ ప్రకటించి ప్రారంభంచిదం తో తామర పురుగు తో నష్ట పోతున్న మా రైతులకు ఒక పరిష్కారం దొరుకుతుంది అనుకున్నాం కానీ హార్టీ కల్చర్ సెంటర్ పనులు ఇంకా ప్రారంభం కాకపోయేసరికి రైతులకు నిరాశే ఎదురైంది.ఇప్పటికైనా హార్టి కల్చర్ సెంటర్ ప్రారంభించి మా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. గత నాలుగు సంవత్సరాలు గా మిర్చి పంట సాగు చేసి తామర పురుగుతో నష్ట పోయిన ఆర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ద్వారా మాకు పరిష్కారం దొరుకుతుంది అనుకున్నాం రైతు జంగిలి వెంకట్రాజు అన్నారు

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**-ఎస్సై భోగం ప్రవీణ్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (తరంగాలు):** మండల కేంద్రంలో ఎస్సై భోగం ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది రాజు, బాబురావు లతో కలిసి వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సె మాట్లాడుతూ.. హెల్మెట్ దరించకుండా, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపడం,వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోవడం,మద్యం సేవించి వాహనాలు నడపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ,అందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

# తిరుమల నర్సరీ గార్డెన్లో ఘనంగా చిత్తనూరి శ్రీనివాసు జన్మదిన వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు 5 ఏ ఎం వాకర్స్ ఆధ్వర్యంలో రిపోర్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ జన్మదిన సందర్బంగా తిరుమల నర్సరీ గార్డెన్ లో చాలా పెద్ద ఎత్తున జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లూ సుధాకర్ రెడ్డి, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలాభిందేల మల్లయ్య, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మంద విక్రమ్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, తోట లాలయ్య,జనం సాక్షి రిపోర్టర్ మధు, టీచర్ వీరాస్వామి, ఎల్ఐసి రాజేందర్,పూర్వ విద్యార్థులు లెనిన్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



**నెక్కొండ,ఫిబ్రవరి 18 ( తరంగాలు):** నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో నెక్కొండ మాజీ ఎంపీటీసీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈదునూరి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ అమలు చేయుటకు తెలంగాణ అసెంబ్లీ లో ప్రవేశపెట్టి, ఏబిసిడి వర్గీకరణలో ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మామాదిగ బిడ్డలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణలో అమలు చేయుటకై ప్రభుత్వం మాదిగ అమరవీరుల త్యాగాల బలమై మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం సందర్భంగా వచ్చిన ఈ రిజర్వేషన్ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి అసెంబ్లీలో తీర్మానించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నెక్కొండ మాదిగ దళిత సంఘాలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, ఇటిక్యాల సంజీవయ్య, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య,వడ్డూరి సారయ్య, ఈదునూరి వెంకన్న, కందిక వీరస్వామి, మాదారపు పీరయ్య, కంకణాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవ

## డాక్టర్ అనితా రెడ్డి





**వరంగల్ ప్రతినిధి, 18ఫిబ్రవరి, తరంగాలు :** దివ్యాంగుల సేవ విశ్వ మానవసేవ అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.మంగళవారం కీర్తి శేషులు పోడు సత్యనారాయణ రెడ్డి జన్మదిన పకార్థం అనితా రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అందుల పాఠశాలలోని పిల్లలకు,స్వధార్ ఆశ్రమం పిల్లలకు పండ్లు,స్వీట్లు ,స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అంధుల సేవ విశ్వమానవ సేవ అని,వారు మనో నేత్రములతో చూడగలరని అన్నారు.వీరికి ఏ సహాయ సహకారాలు కావాలన్న చేస్తామని తెలిపారు. అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ రెడ్డి వారి కుటుంబ సభ్యులు , ఉప్పలయ్య ,సంస్థ నిర్వహకులు కల్యాణి, మణి శంకర్, టీచర్స్,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న

## పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**రాయపర్తి,18 ఫిబ్రవరి, తరంగాలు :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను.ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయన్నారు. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది.కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుందన్నారు.గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని అన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన విలేకరులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)** బిజెపి పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ జిల్లా పత్రిక ప్రతినిధులు (విలేకరులు) ప్రజా ప్రతిభ జిల్లా ప్రతినిధి రామకృష్ణ, జిల్లా ప్రతినిధి సుమన్, తరంగాలు జిల్లా బ్యూరో అంబాల కుమార్, ఉదయ అక్షరం జిల్లా ప్రతినిధి, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, అరుణ ప్రభ జిల్లా ప్రతినిధి ప్రసాద్ తదితరులు కలిశారు.

# ఘనంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు






## -కొత్తూరు శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,18ఫిబ్రవరి, తరంగాలు :** ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,సంబరాలు చేసుకున్నారు. రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్టింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి,పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను,కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి





## -జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ



**చెన్నారావుపేట,ఫిబ్రవరి 18 (తరంగాలు):** పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ సూచించారు.మార్చి 21 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు ప్రక్రియలో భాగంగా చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల నిర్మాణాత్మక మూల్యాంకనం రికార్డులను జిల్లా పరిశీలక బృందం పరిశీలించింది.విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల్లో ప్రతీ సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున నమోదును పరిశీలన చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను, అంతర్గత మూల్యాంకనమును పరిశీలన చేయడానికి బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేసింది. పాపాయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బి.ప్రభాకర్ రావు నేతృత్వంలో కొండా కృష్ణమూర్తి, నల్ల తీగల యాకయ్య సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు కేటాయించిన మార్కులను, నోట్ పుస్తకాలను పరిశీలించారు. మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని హెచ్ఎం జయ, పరీక్షల విభాగం ఇంచార్జ్ శ్రీరామ్ సునీత తెలిపారు.అంతర్గత మూల్యాంకనాన్ని జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ కూడా పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధనను పరిశీలించారు. విద్యార్థులలో కనీస అభ్యసన సమస్యలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సుజన్ తేజ కోరారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి ఉప్పరపల్లి పాఠశాల యొక్క పేరును నిలబెట్టాలని, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా కలెక్టర్ తరపున సన్మానిస్తామని తెలిపారు.

# ఏపీఎం సత్యనారాయణ విఓఏ స్వాతి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తరంగాలు):** గ్రామైఖ్య సంఘాలలో నెలసరి జరిగే లావాదేవీలలో పొరపాట్లు జరిగితే వివో సహాయకులు (వివోఏ లు )విఓ ప్రతినిధులే భాధ్యత వహించాలని డిఆర్డిఏ ఏపిఎం రవీందర్ సూచించారు. మంగళవారం మండలంలోని కోణాచలం గ్రామంలోకి వెళ్ళి సంతోషిమాత ఎస్ హెచ్ ఓ గ్రూప్ వాళ్ళ రికార్డు లను పరిశీలించగా నాలుగు లక్షల రూపాయలు అవినీతి జరిగిందని గ్రూప్ సభ్యులకు తెలియజేయడం జరిగింది. రసంలో స్వర్ణ భారతి మండల సమైక్య జఫర్గడ్ గతంలో పనిచేసిన ఏపిఎం సత్యనారాయణ వివో ఏ స్వాతి కలిసి గ్రూపు సభ్యులకు తెలియకుండా18-06-2021న బ్యాంక్ ఆఫ్ బరోడా స్టేషన్ఘన్పూర్ శ్రీనిధి నుండి డబ్బులు డ్రా చేసినారు.



ఎవరైనా డబ్బులు అడిగితే ఎనిమిది గ్రామంలో మొత్తం రద్దు చేస్తా అని గ్రూపు సభ్యులు బెదిరించిన అప్పటి ఏపిఎం సత్యనారాయణ. ప్రస్తుత ఏపిఎం రవీందర్ కౌంటర్ కి వెళ్ళినప్పుడు ఈ విషయం తెలిసింది. కావున అమ్మాయిగా ఎస్సి మహిళలను మోసం చేసిన వివో ఏ స్వాతి నిత్యం సత్యనారాయణపై మన అధికారులపై నివేదిక ఇవ్వడం జరిగింది.మహిళ సంఘం శ్రీనిధి బ్యాంకు లింకేజీ రిపేమెంట్ ఎట్టి పరిస్థితి గాని ఇవ్వకూడదు ఫోన్ పే ద్వారా సంఘం ఐడి కి బదిలీచేసుకోవచ్చు అన్నారు.

ఎడిటర్ : రత్నం నాగరాజు RNI. TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (తరంగాలు)**

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డుల ధ్వారా పోస్టు కార్డుల ఉద్యమం. కార్యాక్రమంలో పాల్గొన్న బయ్యారం మండలం (టి యు ఎఫ్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈనెల 18 నుండి తలపెట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా బయ్యారం మండలం ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమ కారులకి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.

1). (250 గజాల ఇంటి స్థలం. 25 వేల రూపాయల పెన్షన్)



2). ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలని.

3). తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని.

4. ఉచిత,బస్సు,రైలు పాసులు ఇవ్వాలని. గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 14 నెలలు కావస్తున్న అమలు చేయలేదు వచ్చే పంచాయతీ ఎన్నికల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి.గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వన్నం రామారావ్,ఉపాధ్యక్షులు మీసాల వెంకటయ్య,కోశాధికారి కాసం ఉప్పల్ రెడ్డి,కార్యదర్శి,భీమనపల్లి యాదగిరి,బిజ్జా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం

**రూ.10వేలు అందజేసి మానవత్వం చాటుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,18ఫిబ్రవరి, తరంగాలు :**

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితుడికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. రాయపర్తి మండలం మైలారం గ్రామనికి చెందిన గబ్బేట అనిల్ అనారోగ్యంతో తొర్రూర్ మేడి కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసి, మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులతో మాట్లాడారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి,కోలా సంపత్,ఎల్లస్వామి,తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు









**హైదరాబాద్,18ఫిబ్రవరి, తరంగాలు :**

డీసీసీబీ మరియు సహకార సంఘాల పదవి కాలం 6 నెలలు పొడిగించిన సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డి ని డిసిసిబి చైర్మన్లతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# యల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చుపల్లి గంగాధర్ రావు

**నకిరేకల్ తరంగాలు :**



నకిరేకల్ మండలం మంగళ పల్లితన సోంతగ్రామంలో మాదిగ సోదరు లందరుకలిసి సంయుక్తంగా నూతనంగా నిర్మించుకున్న యల్లమ్మ తల్లి గుడిలో పెద్దమేతరి కందికంటి వెంకన్న ఆద్వర్యంలో కుల పెద్దలు, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గోన్న అనంతరం పండుగ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులందరిని శాలువాలతో సన్మానించిన కుల పెద్దలు ఈకార్యక్రమంలో డైరెక్టర్ గొడ్డేటి సైదులు మార్కెట్ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్య , గ్రామ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్ , మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను ,వార్డు సభ్యులు పోలగోని రాములు ,పెరుమాళ్ళ నాగయ్య ,కట్టా ధన్ రాజ్ మాజీ స్కూల్ చైర్మన్స్ కొయగూర అనీలరమేష్,గునగంటి సురేష్ , సీనియర్ నాయకులు బచ్చుపల్లి మునేందర్గ గాదరి లక్ష్మయ్యకందికంటి జానయ్య గుండాల సోమయ్య చింతల వీరయ్య,కందికంటి మారయ్య,కందికంటి లింగయ్య నకిరేకంటి అంజయ్య కందికంటి రమేష్ కందికంటి వెంకన్న,కొయగూర రమేష్, కొప్పుల వెంకన్న గారు,కంచర్ల ఈశ్వరచారి, గాదరి రాఘవులు,మర్రి రామానర్సు కందికంటి యల్లయ్య ,తుమ్మల నాగేష్ ,చింతపల్లి రాజు,వల్కి సైదులు,వల్కి వెంకన్న ,తుమ్మల క్రిష్ణ గ్రామ పార్టీ నాయకులు మరియు యువత పాల్గోన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**-పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





**రాయపర్తి,18ఫిబ్రవరి, తరంగాలు :**

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు.రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని గంప నెత్తిన ఎత్తుకుని మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా, భక్తులతో కలిసి ఝాన్సీ రెడ్డి గంప నెత్తినెత్తుకొని అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు.భక్తి మయమైన ఈ వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మనోభావాలను మరింత బలపరిచేలా ఉంటాయి. మన సంస్కృతి, సంప్రదాయాలను పటిష్టంగా కొనసాగించాల్సిన బాధ్యత మనందరిదీ. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.భక్తులు గంపలతో అమ్మవారికి తమ భక్తి అర్పించారు. ఆలయ పరిసరాల్లో వివిధ భక్తి కార్యక్రమాలు, సంగీత భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా అన్నదానం, భక్తి గీతాలు, కృష్ణ లీలలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, స్థానికులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆత్మీయత, వారి భక్తి భావానికి హర్షం వ్యక్తం చేశారు. వారు గ్రామాభివృద్ధి గురించి, ఆలయ అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి కూడా ప్రజలతో చర్చించారు.

# ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందజేయడమే లక్ష్యం














## జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా





**వరంగల్ ప్రతినిధి,18ఫిబ్రవరి, తరంగాలు**

ప్రజలకు నాణ్యమైన పెట్రోల్,డీజిల్ అందజేయడమే లక్ష్యమని జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా మామునూరులోని సెంట్రల్ జైలు ప్రాంగణంలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా, వరంగల్ రేంజ్ డిఐజీ యం. సంపత్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్, టైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోల్ మరియు డీజిల్ ప్రజలకు అందజేస్తుందన్నారు.ఈ బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొని వస్తూ వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఈ జైళ్ల శాఖ ఆసరాగా నిలుస్తుందని అన్నారు.లాభా పేక్ష లేకుండా పెట్రోలు బంకులను నిర్వహించడం మా శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం అని డిజీ పేర్కొన్నాడు. కళాసాగర్, పర్యవేక్షణ అధికారి కేంద్రకారాగారము, వరంగల్, మామునూరు జైలు నందు ఎన్నో రకముల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు చేపడుతున్నామని, నూతనంగా ప్రారంభించిన ఈ పెట్రోల్ బంకులో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా వరంగల్ రెంజ్ డీఐజీ ఎం.సంపత్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, నితిన్ సీలుకర్, భారత్ పెట్రోలియం స్టేట్ హెడ్ (రిటైల్), తెలంగాణ హాజరయ్యారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి కల్తీ లేని నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్న జైళ్ల శాఖ యొక్క పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు.అనంతరము, ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి కళాసాగర్, ఉపపర్యవేక్షణ అధికారులు వెంకటేశ్వర స్వామి,ఎం. జ్యోతి, జైలరు కె. పూర్ణచందర్, డిప్యూటీ జైలర్లు, కారాగాల సిబ్బంది, ఎం.రమేష్ అడిషనల్ కమాండెంట్, ఫోర్త్ బెటాలియన్, బిశ్వరూప్ రాయ్, టెరిటరీ మేనేజర్ బిపిసిఎల్ వరంగల్ తదితరులు పాల్గొన్నారు.

**భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా...**

వరంగల్ జిల్లా మామునూరులోని సెంట్రల్ జైలు ప్రాంగణంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా హాజరయ్యారు.ఈ సందర్భంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వేద పండితులు ముఖ్య అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు భారతి, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

